# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 96 గుంటూరు, మంగళవారం 16-12-2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




## రైతులకు శుభవార్త

# రూ.లక్ష వరకు రుణాలు

**అమరావతి, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్‌ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఆయా ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్ధిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. సదరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఏరోజైతే లోన్ తీసుకుంటున్నారో అప్పటి నుంచి ఏడాదిలోపు అసలుతోపాటు వడ్డీని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. దీనిని పెట్టుబడి లేదా వ్యాపార సలహా కాదని పాఠకులు గమనించాలి. మీరు చేసే వ్యాపారాలు లేదా పెట్టుబడుల వల్ల కలిగే లాభనష్టాలకు, సమాచారానికి ఆంధ్రజ్యోతి ఎలాంటి బాధ్యత వహించదు. మీ వ్యాపార, పెట్టుబడి లేదా ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు, మీ సర్టిఫైడ్ ఆర్థిక సలహాదారులను సంప్రదిస్తే మంచింది.

## శ్రీచరణికి నజరానా.. ఉత్తర్వులు జారీ



**అమరావతి, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళా ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ కనబరిచిన క్రికెటర్ శ్రీచరణికి ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహం ప్రకటించింది. రూ. 2.50 కోట్ల నగదుతోపాటు కడప నగరంలో 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి స్థలాన్ని కేటాయించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగ నియమించింది. ఈ మేరకు సోమవారం ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రికెట్‌కు నల్లపురెడ్డి శ్రీచరణి ఎంపికయ్యారు. 21 ఏళ్ల ఆమె లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్. ఈ ఏడాది శ్రీలంకలో జరిగిన వన్డేల్లో ఆమె అరంగేట్రం చేశారు. ఐసీసీ మహిళ ప్రపంచ కప్ గెలుచుకోవడంలో శ్రీచరణి కీలక పాత్ర పోషించారు.

## నారా లోకేష్ మరో సర్‌ప్రైజ్ ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో అందరికీ తెలిసిన సంగతే. సోషల్ మీడియా ద్వారా తనకు వచ్చే వినతులు, అభ్యర్థనలను వేగంగా పరిష్కరించే నారా లోకేష్.. రాష్ట్ర ప్రజలకు కొన్ని సర్‌ప్రైజ్‌లు కూడా ఇస్తుంటారు. టీసీఎస్ వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన సమయంలో.. నారా లోకేష్ ఇదే తరహాలోనే సోషల్ మీడియా ద్వారా సర్‌ప్రైజ్ అంటూ ప్రకటించారు. తాజాగా మరోసారి నారా లోకేష్ ఇలాంటి ట్వీటే చేశారు. ప్రస్తుతం నారా లోకేష్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గెట్ రెడీ వైజాగ్.. ఈ నెలలోనే అంటూ ట్వీట్ చేసిన లోకేష్.. ఎవరో



గెస్ చేయడంటూ నెటిజనానికి చిన్నపాటి పజిల్ కూడా పెట్టారు.

" వైజాగ్ గెట్ రెడీ.. ప్రపంచ ఛాంపియన్లు ఈ నెలలోనే వచ్చేస్తున్నారు. ఎవరో ఊహించండి" అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. అయితే నారా లోకేష్

2 లో

# కేవలం 9 రోజుల్లోనే..





**అమరావతి, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి తన పెద్దమనసు చాటుకున్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలోనే ఇచ్చిన మాట నిలబెట్టుకుని దటీజ్ పవన్ కళ్యాణ్ అనిపించుకున్నారు. హామీ ఇచ్చిన తొమ్మిది రోజుల్లో ఓ పాఠశాలకు.. 25 కంప్యూటర్లు, లైబ్రరీ నిండుగా పుస్తకాలు సమకూర్చారు పవన్ కళ్యాణ్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చిలకలూరిపేట శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్లో అందుబాటులో ఉన్న గ్రంథాలయం, ల్యాబ్, పాఠశాల గదులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఈ సమయంలోనే శారదా స్కూలు లైబ్రరీలో పుస్తకాలు తక్కువగా ఉండడాన్ని పవన్ కళ్యాణ్ గమనించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్కూలు లైబ్రరీ నిండుగా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.. కేవలం తొమ్మిది రోజుల్లోనే తన హామీ నిలబెట్టుకున్నారు పవన్ కళ్యాణ్. శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లతో అధునాతన స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేయించారు. పుస్తకాలతో గ్రంథాలయాన్ని నింపేశారు. పెద బాలశిక్ష నుంచి కాశీమజిలీ కథల వరకు పలు పుస్తకాలను అందుబాటులో ఉంచారు. అలాగే విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లీష్, హిందీ, తమిళం, కన్నడ, ఒడియా వంటి భాషల

2 లో

## పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో రాష్ట్రం రగిలిపోయింది: సీఎం

**విజయవాడ, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందుకోసం 6.8 ఎకరాల భూమి కేటాయించామని చెప్పారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళా క్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం



నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు. 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. పొట్టి శ్రీరాములకు గుర్తింపు తెచ్చిన పార్టీ ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 1985లోనే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారన్నారు.

2 లో

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ



**అమరావతి, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు.

2 లో

## వైసీపీ బైక్ ర్యాలీ.. రెండు వర్గాల మధ్య ఘర్షణ.

**అనంతపురం, డిసెంబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో వైసీపీ నేతలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ బైక్ ర్యాలీలో ఒక వర్గం వారు ముందుకు వెళ్లాంటే.. మరో వర్గం వారు ముందుకు వెళ్లాలంటూ ప్రయత్నించడంతో ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలయ్యా యి. పోలీసులు జోక్యం చేసుకుని.. ఈ ఘర్షణలో గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల వారికి పోలీసులు సర్ది చెప్పారు. నగరంలోని వైసీపీ కార్యాలయం నుంచి క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు ఈ ర్యాలీ సాగింది. ఇంతకీ ఏం జరిగిందంటే..? ఆంధ్రప్రదేశ్‌లో వైద్య



కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురంలో వైసీపీ నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్ రెడ్డితోపాటు కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేవలం 9 రోజుల్లోనే..

పుస్తకాలను సమకూర్చారు. మొత్తం రూ. 25 లక్షల వరకూ ఖర్చు చేసి పవన్ కళ్యాణ్ వీటిని ఏర్పాటు చేయించారు.
సోమవారం రోజున చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీలను ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. మరోవైపు పాఠశాలల అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టికి పెట్టారు. క్షేత్ర స్థాయి పర్యటనల సమయంలో పవన్ కళ్యాణ్ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుంటారు. వాటిని సమకూరుస్తుంటారు.
గతంలో అన్నమయ్య జిల్లాలోని మైసూరవారిపల్లిలో పర్యటించినప్పుడు.. ఆ గ్రామంలోని పాఠశాలకు ఆట స్థలం లేదని తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. రూ. 65 లక్షల సొంత నిధులు వెచ్చించి గ్రౌండ్ ఏర్పాటు చేయించారు. కడప మున్సిపల్ స్కూల్ సందర్శించిన సమయంలో.. అక్కడి పరిస్థితులను గమనించి మోడల్ కిచెన్ ఏర్పాటు చేయించారు.

# నారా లోకేష్ మరో సర్‌ప్రైజ్ ట్వీట్

చేసిన ట్వీట్ ఎవరి గురించో నెటిజనం ఇట్టే కనిపెట్టేశారు. భారత మహిళల క్రికెట్ జట్టు.. ఇటీవల వన్డే ప్రపంచకప్ నెగ్గిన సంగతి తెలిసిందే. అయితే శ్రీలంక మహిళల క్రికెట్ జట్టుతో భారత మహిళల క్రికెట్ జట్టు.. విశాఖ వేదికగా రెండు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. డిసెంబర్ 21, డిసెంబర్ 23వ తేదీలలో విశాఖలోని ఏసీఏ వీడీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా భారత్ శ్రీలంక మహిళల క్రికెట్ జట్ల మధ్య రెండు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నారా లోకేష్ చేసిన ట్వీట్ దీని గురించే అంటూ నెటిజనం సమాధానం ఇస్తున్నారు.మరికొంతమంది నెటిజనం మాత్రం అర్జెంటీనా ఫుట్ బాల్ స్టార్ లియోనాల్ మెస్సీ తరహాలో ఎవరైనా వస్తున్నారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. %+ూూ% టూర్‌లో భాగంగా లియోనాల్ మెస్సీ.. హైదరాబాద్ వచ్చిన సంగతి తెలిసిందే. తొలుత కోల్ కతా వచ్చిన మెస్సీ.. అక్కడి నుంచి హైదరాబాద్ వచ్చారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఫుట్ బాల్ మ్యాచ్ ఆడారు. ఈ నేపథ్యంలో ఈ తరహాలోనే విశాఖకు కూడా ఎవరైనా వస్తున్నారా లేదా.. మెస్సీనే తీసుకువస్తున్నారా అంటూ నెటిజనం కామెంట్లు చేస్తున్నారు. అయితే ఎక్కువ మంది మాత్రం మహిళల క్రికెట్ జట్టు రాకను ఉద్దేశించే నారా లోకేష్ ఈ ట్వీట్ చేశారని అంచనా వేస్తున్నారు.మరోవైపు మరికొద్ది రోజుల వ్యవధిలోనే విశాఖలో మూడు క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ , శ్రీలంక మహిళల క్రికెట్ జట్ల టీ20 సిరీస్‌లో భాగంగా మొదటి టీ20 డిసెంబర్ 21న, రెండో టీ20 డిసెంబర్ 23వ తేదీన జరగనుంది. ఇక జనవరి 26వ తేదీన భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 మ్యాచ్ జరగనుంది.

# పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో రాష్ట్రం రగిలిపోయింది: సీఎం

2003, మార్చి 10వ తేదీన ఆయన జన్మించిన నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా మార్చామని వివరించారు. చెన్నైలో ఆయన ఆత్మార్పణ చేసిన భవనాన్ని సంరక్షించాలని నిర్ణయించాం. ఈ భవనాన్ని భావితరాలకు గుర్తుండేలా దానిని స్మారకంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పొట్టిశ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని.. ఆయన తెలుగు ప్రజల ఆస్తి, సెంటిమెంట్, గుండె చప్పుడు అని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. తెలుగు జాతిని నెంబర్1గా నిలబెట్టినప్పుడే పొట్టిశ్రీరాములకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మరో 22ఏళ్లలో తెలుగుజాతి నెంబర్ వన్‌గా నిలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సంపద సృష్టించటానికి ఏకైక విధానం పీపీపీ అని చెప్పారు. పీపీపీపై వైసీపీ అనవసర రాజకీయం చేస్తోందంటూ మండిపడ్డారు. పీపీపీ అంటే ప్రభుత్వ ఆస్తి అని గుర్తించాలంటూ ఆ పార్టీ నేతలను సూచించారు. పీపీపీ మెరుగైన విధానం అని కేంద్రం కూడా స్పష్టం చేసిందని చెప్పారు. భావితరాల కోసం సంపద సృష్టించి ఆదాయం పెంచేందుకే పీపీపీ పద్ధతిలో వివిధ ప్రాజెక్టులు తెస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానులు విధానం మహా కుట్ర అని తెలిపారు. రాష్ట్ర రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని పరిస్థితి తెచ్చి అపహాస్యం చేశారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ఏపీ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెడతామని పేర్కొన్నారు.

# దుర్గి శ్రీయుత తహసిల్దార్ వారి కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి..



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.పల్నాడు జిల్లా,దుర్గి మండల తాహశిల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరయోధుడు. గాందేయవాది తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం డిమాండ్ చేస్తూ 58 రోజులు నిరాహారదీక్ష చేసి ఆ దీక్షలోనే ప్రాణం విడిచి అమరుడయ్యారని అన్నారు.ఆయన వర్ధంతి తహసిల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది ఆ మహనీయుడికి నివాళులర్పించి ఉన్నారు...

# పండించినపంటలకు గిట్టుబాటుధర అందించి రైతులను అదుకోవాలి.!!

పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 15 రిపోర్టర్ సి. రాము : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు సీపీఐ రైతు సంఘము అద్వర్యములో తహశీల్దార్ కార్యాలయము దగ్గర సీపీఐ సీనీయర్ నాయకులు వై.సూర్య నారాయణరెడ్డి, నారాయణ వెంకట రాముడు యాదవ్ అద్వర్యములో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్బంగా సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ పెద్ద వడుగూరు మండల వ్యాప్తంగా పత్తి, వేరుశనగ, మొక్కజోన్న అనేక రకమైన పంటలు సాగుచేయడము జరిగింది. పంట కాలము పూర్తీ అయి కోతలు జరుగు తున్నాయి కానిగిట్టుబాటు ధర అయితే రైతులకు అందించడము లేదు వేరు శనగ 35వేలు నుండి 40వేలు వరకు పెట్టుబడి పెడితే కేవలము ఎకరాకు రెండు,మూడు బస్తాలు దిగుబడి వస్తే అదికూడ క్వింటా వేరుశనగ ధర 5వేలు నుండి 6వేలు అడుగు తున్నారు.మొక్క జొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35వేల రూపాయలు సాగు ఖర్చులు అవుతున్నాయి నెల కిందట 2300రూ" ఉన్న మొక్కజొన్న క్వింటా ధర ఈరోజు 1700లకు రావడం వలన రైతులు నష్ట పోతున్నారు. అధరకూడ రెండు నెలలు అప్పుగా రైతుల నుండి ప్రయివేటు వ్యాపారస్తులు కోనుగోలు చేస్తున్నారు. మరోసమస్య అమాంతంగా రేట్లుతగ్గిస్తున్నారు అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తోప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేయాలి అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది సాగు ఖర్చులు అధిక దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు



చేసుకుంటున్నారు.ఇప్పటి కైనా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వముప్రకటించినమద్దతుధరలకు కనీసము 30శాతము బోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా

# తెలుగు తమ్ముళ్లకు శిక్షణ నిర్వహించిన కొమ్మలపాటి శ్రీధర్





క్రైంకౌంటర్ కోటేశ్వరరావుగుంటూరు జిల్లా : గుంటూరు జిల్లా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు పల్నాడు జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఈ సందర్భంగా పలు అంశాలపై శిక్షణ అందించారు ఈ శిక్షణా తరగతుల్లో తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతాలు, నైతిక విలువలు, నాయకుల పాత్రలు-బాధ్యతలు, అలాగే ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం-పరిణామం వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించారు

# 17వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన




క్రైమ్ న్యూస్ పోతిగంటి నాగేశ్వరరావు క్రోసూరు 17వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా క్రోసూరు మండలం ఆవులవారిపాలెంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాదాసు సాంబయ్య అనే రైతు ఆన్లైన్ సమస్య ఉందని సమస్యను ఎమ్మెల్యేకి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీనికి రైతు కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మొగల్ జాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.





సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం మెయిన్ రోడ్ అయ్యప్ప స్వామి దేవాలయం నందు స్వాముల సద్ది కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసన సభ్యులు.శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు.అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు.ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బ్లాంకెట్లు అందించిన స్ఫూర్తి ఫౌండేషన్






క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తుళ్లూరు మండలం తుళ్లూరు గ్రామంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కోరిక మేరకు 50 మందికి బ్లాంకెట్లు అందించారు మొన్న సిరిపురం గ్రామంలో సంస్థ చైర్మన్ కోరిక మేరకు పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు బ్లాంకెట్లు అందించడం కూడా జరిగింది పరిశుద్ధ కార్మికులు పడుతున్న కష్టాన్ని చూసి స్పందించారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఈ బ్లాంకెట్లను ఫౌండేషన్ సిబ్బంది కడియాల శివప్రసాద్ చేతుల కార్మికులకు సోమవారం అందజేశారు ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు తుళ్లూరు పంచాయతీ సెక్రటరీ మరియు తాడికొండ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య పాల్గొన్నారు

## ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమం జయప్రదం చేయండి

### వైద్యాధికారులు జాఫ్రీన్, మహమ్మద్ షాద్

క్రైమ్ న్యూస్ పోతిగంటి నాగేశ్వరరావు క్రోసూరు క్రోసూరు డిసెంబర్ 15, విశాలాంధ్ర ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నట్లు పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు జాఫ్రీన్, మహమ్మద్ షాద్ లు తెలిపారు సోమవారం పల్స్ పోలియో బ్యానర్ను ఆవిష్కరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని క్రోసూరు మండలంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు డిసెంబర్ 21 పోలియో దినం సందర్భంగా అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు బూత్ స్థాయిలో పోలియో చుక్కలను వేస్తారని, ఆరోజు పలు కారణాల వల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయినా పిల్లలకు తిరిగి ఈనెల 22,23 వా తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేసింది లేనిది పరిశీలిస్తాయని వారు పేర్కొన్నారు భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందు జాగ్రత్తల్ని తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ క్రోసూరు మండలంలో గుర్తించిన పలు ప్రాంతాలలో అనగా మురికివాడలు, సంచార జాతులు, నిర్మాణ స్థలాలు, ఇటుక క్షేత్రాలు, ఇతర వలస ప్రాంతాల్లోని నివసిస్తున్న



ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయటానికి మొబైల్ బృందాలు పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంద్రు కాశయ్య, అనుముల వెంకట్రాంరెడ్డి మార్కెట్ యార్డు డైరెక్టర్ దుద్దుల యోహాను మైనార్టీ నాయకులు హాసన్ హెల్త్ సూపర్వైజర్ శివుడు తదితరులు పాల్గొన్నారు

## గార్లపాటి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా కూనాల నాగరాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ షరీఫ్ పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరయోధుడు. గాందేయవాది. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం డిమాండ్ చేస్తూ 58 రోజులు నిరాహారదీక్ష చేసి ఆ దీక్షలోనే ప్రాణం విడిచి అమరుడయ్యారని డాక్టర్ షరీఫ్ అన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా గార్లపాటి దాసు ఆధ్వర్యంలో ఘనముగా నివాళులు అర్పించినవారు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు. పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ కంచర్ల అచ్యుతరావు. షేక్ మస్తాన్( వాచీలు) దుగ్గి రిచర్డ్స్(చినబాబు). ఊటుకూరు క్రీస్తు రాజు. జవ్వాది బాబాబు తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా కొనసాగుతున్న ప్రజల వద్దకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : 17వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా క్రోసూరు మండలం ఆవులవారిపాలెంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాదాసు సాంబయ్య అనే రైతు ఆన్లైన్ సమస్య ఉందని సమస్యను ఎమ్మెల్యేకి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీనికి రైతు కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, అధికారులు ఎంపీడీవో జి . రవికుమార్, తాసిల్దార్ నాగరాజు, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్మషం లేని ప్రేమ క్రిస్టమస్



బిక్కవోలు క్రైం కౌంటర్ డిసెంబర్ 15 కల్మషం లేని ప్రేమ, అర మరికలు లేని ఆదరణ, ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడమే ముఖ్య ఉద్దేశ్యం, మానవ జీవితం లో కష్టాలు దాటుకొని జీవించే విధానంలు ఎన్నో ప్రభువు ఏసు జనులకు సూచించారు. అనేక దివ్య మహిమల ద్వారా ఆ విషయంలలోని యదార్ధత అందరికి అర్ధం అయ్యేలా చేశారు. అయన బోధనలే నేటి జన జీవనం కు మార్గంగా నిలిచాయి. ఉదాహరణ కు ఒక అరణ్య ప్రాంతం లో కొంతమంది వ్యాధిగ్రస్తులు ఇబ్బంది తెలుసుకొని ప్రభువు అక్కడికి బయలు దేరాగా అయన వెంట జనం తండోప తండాలుగా బయలుదేరి వెళ్లారు.సాయంత్రం అయ్యేసరికి శిష్యులు ఇంతమంది ఇక్కడ ఉంటే వీరికి ఆహారం ఇబ్బంది అవుతుంది అని పంపించేద్దాం అని చెప్పగా, లేదు మనకోసం వచ్చిన వారికి మనమే ఆహారం ఇవ్వాలి అని ఏసు అనగా, మన వద్ద అంత ఆహారం లేదని ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలు మాత్రమే వున్నాయి అని వారు చెప్పగా, ప్రభువు వాటిని తీసుకు రమ్మని వాటినే అందరికీ పంచడం జరిగింది. వాటిని ముక్కలు గా చేసి పంచగా దేవుని మహిమ అందరి ఆకలి తీరింది. ఆహారం ఎంత అన్నది కాదు అది పంచే మనసు మహిమ ముఖ్యం. ఏసు జీవితం లో ఇలాంటి సంఘటనలు ఎన్నో వున్నాయి. ప్రస్తుత రోజులలో వాటిని ఆచరించి క్రిస్టియన్ సోదరులు ఎంతో మందికి ఆకలి తీరుస్తున్నారు. దీన్ని ఆదర్శంగా తీసుకొని బిక్కవోలు మండలం బలభద్రపురం లో క్రైస్తవయువకులు ఎస్సీ పేటలో ఫ్రెండ్స్ ఫ్యామిలీ క్రీస్మస్ మెంబెర్స్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ, క్రీస్మస్ ట్రీ, శాంతాక్లాస్, ఏసు క్రీస్తు జననం యొక్క పశువుల పాక , క్రీస్మస్ డాన్స్ లు,ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.డాక్టర్ రెవరెండ్ ఎమ్ ఆశీర్వాదం క్రీస్మస్ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ విజయకుమార్ ,పాస్టర్ అగస్టీన్, పాస్టర్ ప్రసాద్ , సబితా జాన్ క్రీస్మస్ శుభాలు తెలియజేశారు, ఈ కార్యక్రమం నిర్వహించిన 14 మంది ఫ్రెండ్స్ పాడిన ప్రత్యేకమైన సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఐదు రొట్టెలు, రెండు చేపలు అల్పాహారం తో కనులు విందుగా, క్రీస్మస్ వేడుకలు నిర్వహించారు. ఫ్రెండ్స్ యూత్ మెంబెర్స్. డోకుబుర్ర రవికుమార్ , బుంగ వెంకటేష్,చాపల సతీష్ కుమార్,ఉండ్రాసపు గంగరాజు, డోకుబుర్ర బాబురావు,డోకుబుర్ర వీర్రాజు,ఉండ్రాసపు అనిల్, కిరాల వరప్రసాద్, నేదూరి చంటి, గండ్రాల మణి కుమార్, డోకుబుర్ర రాజు కుమార్,డోకుబుర్ర సునీల్,డోకుబుర్ర నిహల్ తేజ, కుమార్ రాజా ల ను అభినందించిన పాస్టర్లు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో క్రైస్తవ భక్తులు హాజరయ్యారు.

## దొడ్లేరులో పర్యటించిన ఎమ్మెల్యే ప్రవీణ్ పలువురికి నివాళి





: క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో షేక్ మస్తాన్ వలి మరియు కంబపు సావిత్రమ్మ మరణించగా వారి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివా రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు

## అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానం అందుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**క్రైం కౌంటర్ ప్రతినిధి::::కె రాఘవ**వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఈ నెల 30 వ తేదీన అన్నదాన కార్యక్రమానికి విచ్చేయవలసినదిగా శ్రీ అభయ హస్త గోవింద సేవ మండలి సొసైటీ వారు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ హస్త గోవింద సేవ మండలి సొసైటీ ప్రెసిడెంట్, సేవా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గర్జించిన గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం :** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పలనాడు జిల్లాలో సేకరించిన వినతి పత్రాలను నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమంలో పాల్గొన్నారు సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త లిడాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ పేదవానికి వైద్యాన్ని వైద్య విద్యని ఉచితంగా అందించాలని నాడు జగనన్న ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ తీసుకువచ్చి 7 మెడికల్ కాలేజీలు పూర్తిగా రన్నింగ్ లోకి తీసుకువచ్చి 4 మెడికల్ కాలేజీలను సంసిద్ధం చేసి 6 మెడికల్ కాలేజీలు వివిధ కట్టుబడి దశలోకి తీసుకువచ్చారని నేడు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవాని ఉచిత విద్య, వైద్యం హక్కును కాలరాస్తుందని ఈ ప్రైవేటీకరణను ఆపేందుకు ఎంతో మంది పేద ప్రజలు కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని వారి ఆక్రోధనే కూటమి ప్రభుత్వాన్ని కాలరాస్తుందని తెలియజేశారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** నకరికల్లు మండలం దేచవరం గ్రామంలో ఏర్పాటు చేసిన. సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు. తెలియజేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు.శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు, మత పెద్దలు పాల్గొన్నారు

# మార్కెట్ లోకి "స్మైల్ ఎకో" ఉత్పత్తులు

## లాంఛనంగా తరలించిన శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి

**క్రైం కౌంటర్ ప్రతినిధి::కె రాఘవశ్రీసిటీ, డిసెంబర్ 15, 2025:**శ్రీసిటీలోని స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉత్పత్తులను మొట్టమొదటగా సోమవారం మార్కెట్ లోకి విడుదల చేశారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున పరుచూరి సమక్షంలో శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి లాంఛనంగా కంపెనీ ఆవరణ నుంచి ఉత్పత్తుల వాహనాన్ని తరలించారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఉత్పత్తులు (శానిటరీ న్యాప్‌కిన్స్) తయారు చేసే ఈ కంపెనీ ఈ ఏడాది 5న %ఋాచీూ% మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభమైంది. శరవేగంగా ఉత్పత్తులు మొదలుపెట్టి సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే తొలి ఉత్పత్తులను విజయవాడకు పంపింది.





ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ తొలి ఉత్పత్తుల విడుదలతో వాణిజ్య కార్యకలాపాలకు శ్రీకారం చుట్టామని, రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శ్రీసిటీలో అనుకూల పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ మద్దతు తమ వ్యాపార అభివృద్ధిలో కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు.

స్మైల్ ఎకో ఉత్పత్తులు మార్కెట్ కు విడుదల పట్ల కంపెనీ ఎండీ, సిబ్బందికి నిరీషా సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. స్థానికుడు, శ్రీసిటీ ఉద్యోగి నుంచి పారిశ్రామికవేత్తగా మల్లికార్జున పయనం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్థానిక యువతకు మరింత ఉపాధి కల్పించే దిశగా కంపెనీ ఇంకా వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటికరణ ర్యాలీలో పాల్గొన్న పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్




**క్రైం కౌంటర్ కారంపూడి** మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గోపిరెడ్డి. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో జరిగిన భారీ ర్యాలీలో పల్నాడు జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్ము చంద్ర శేఖర్ మాట్లాడుతూ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్క వై యస్ ఆర్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రైవేటికరణను ఆపకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం నుండి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'నో హెల్మెట్ - నో ఎంట్రీ' నిబంధన అమలు ప్రారంభం




**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ శ్రీసిటీ, డిసెంబర్ 15, 2025:**తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీసిటీ పోలీసులు శ్రీ సిటీ సెక్యూరిటీ సిబ్బంది సహకారంతో 'నో హెల్మెట్–నో పెట్రోల్' నిబంధన అమలు ప్రారంభించారు. ద్విచక్ర వాహనదారుల భద్రతను మరింత పటిష్టం చేయాలని లక్ష్యంగా సోమవారం ఉదయం నుంచి ఈ నిబంధనను శ్రీసిటీ అంతటా కఠినంగా అమలు చేశారు. దీనికి అదనంగా 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను అమలు చేస్తూ, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు శ్రీసిటీలోకి ప్రవేశం నిరాకరించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచి, బాధ్యతాయుతమైన ప్రయాణ సంస్కృతిని ప్రోత్సహించడమే దీని లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. నిబంధనల అమలులో భాగంగా, స్థానిక సెంట్రల్ ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. హెల్మెట్ ధరించిన వాహనదారులను ఆపి అభినందనలు తెలియజేయగా, హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై చట్ట ప్రకారం జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీసిటీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ వై.రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని, హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత కీలకమని పేర్కొంటూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఖోఖో పోటీల్లో బ్రహ్మనాయుడు స్కూలు విద్యార్థుల హవా

**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి దివాకర్** ఈ నెల 8, 9, 10 మూడు రోజుల విజ్ఞాన్ యూనివర్సిటీ వారు నిర్వహించిన గురజాల డివిజన్ సెయింట్ జోసెఫ్ రెంటచింతల పాఠశాల వేదికగా జరిగిన క్రీడా పోటీలలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో అండర్– 14, అండర్–17 విభాగాలలో మొదటి స్థానం బాలికల విభాగంలో అండర్–17 ద్వితీయ స్థానం సాధించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. శివ శేషిరెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్ విభాగంలో 800 మీటర్స్ బాలికల విభాగంలో హర్షిత ప్రథమ స్థానం. అండర్–17 బాలుర విభాగంలో అంకమ్మరాజు బ్రాడ్ జంప్ లో ద్వితీయ స్థానం గెలుపొందడం జరిగినదని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్ణ రాజు, అమల,సుష్మిత తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com